TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 13 | బుధవారం 6 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### దేశవ్యాప్తంగా పెను

## సంక్షోభం పొంచి ఉంది..

### బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: కేజ్రీవాల్

పశ్చిమ బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన తర్వాత, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఒక ప్రధాన రాజకీయ సంక్షోభం పొంచి ఉందని, బీజేపీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన ఆరోపించారు.

వార్త 2లో

### టీవీకే లెజిస్లేచర్ పార్టీ నేతగా

# విజయ్ ఎన్నిక

- విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో సమావేశం
- ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం
- మద్దతు కూడగట్టే వ్యవహారంలో దూకుడుగా వ్యవహరించరాదు
- ఏ రాజకీయ పార్టీని బతిమాలే విధంగా ఉండకూడదు
- మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖం



తమిళగ వెట్రి కళగం శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత విజయ్ మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో టీవీకే కార్యాలయంలో విజయ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లెజిస్లేటివ్ పార్టీ నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమైంది.టీవీకే తమిళనాడులో అనూహ్య విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేక పోయింది.



వార్త 2లో



### తమిళనాడు సీఎం ఎం.కే. స్టాలిన్ రాజీనామా.. గవర్నర్ ఆమోదం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం పరాజయం పాలైన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. 2

### రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత

# ఛీ కొట్టించుకునే పరిస్థితులు

- రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ
- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో
- ప్రజలు స్పష్టమైన తీర్పు
- కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

వార్త 2లో



### కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్

# చేసే దమ్ము రేవంత్‌కు లేదా

కరీంనగర్,

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు.





### జూబ్లీహిల్స్ అమ్మాయిల ట్రాప్ కేసు.. మరో నలుగురి అరెస్ట్

వార్త 2లో



2

### బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది: వీహెచ్

### బిజెపికి సిఇసి ఏజెంట్‌గా

# మారింది

బిజెపికి ప్రతిపక్ష నేతల్ని టార్గెట్ చేయడం అలవాటేనని దీదీ మమతా బెనర్జీ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే ఓట్ల తొలగించే ప్రక్రియ జరిగింది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కమిషన్ పై మమతా తీవ్ర విమర్శలు చేశారు.




2



2

### కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైంది : హరీష్ రావు



2

### ఒకేరోజు 6 ప్రాంతాల్లో హైడ్రా దాడులు.. అక్రమ యూనిట్లపై ఉక్కుపాదం

# టీవీకే లెజిస్లేచర్ పార్టీ నేతగా విజయ్ ఎన్నిక





## విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో సమావేశం

## ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం

## మద్దతు కూడగట్టే వ్యవహారంలో దూకుడుగా వ్యవహరించరాదు

## ఏ రాజకీయ పార్టీని బతిమాలే విధంగా ఉండకూడదు

## మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖం

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళగ వెట్రి కళగం శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత విజయ్ మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో టీవీకే కార్యాలయంలో విజయ్ సమావేశమ య్యారు. ఈ సమావేశంలో లెజిస్లేటివ్ పార్టీ నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమైంది. టీవీకే తమిళనాడులో అనూహ్య విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేక పోయింది. దీంతో పార్టీకి అవసరమైన సీట్లను కూడగట్టే విషయంపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగిట్టు చెబుతున్నాయి. మద్దతు కూడగట్టే వ్యవహారంలో దూకుడుగా వ్యవహరించరాదని, ఏ రాజకీయ పార్టీని బతిమాలే విధంగా ఉండకూడదని టీవీకే నేతలు ఒక అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో విజయం సాధించింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని తెలుస్తోంది. రెండు మంత్రి పదవులను కాంగ్రెస్ ఆశిస్తోందని, వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగిస్తున్నాయని చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# దేశవ్యాప్తంగా పెను సంక్షోభం పొంచి ఉంది..

## బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన తర్వాత, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఒక ప్రధాన రాజకీయ సంక్షోభం పొంచి ఉందని, బీజేపీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమిని, అస్సాంలో బీజేపీ పట్టును ప్రస్తావిస్తూ.. అధికార బలం, దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని విపక్షాలను అణచివేస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఓటమి పాలవ్వడం ప్రజాస్వామ్యానికి చేటని, ఇది కేవలం ఒక రాష్ట్ర ఎన్నికల ఫలితం మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుపై దీని ప్రభావం ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ విజయం సాధించిన విధానం సరైనది కాదని, త్వరలోనే దేశం తీవ్రమైన రాజకీయ, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కోబోతో ందని ఆయన హెచ్చరించారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాల తీరుపై కేజ్రీవాల్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇలా ఉండగా, బీజేపీ తన గెలుపును ప్రజాస్వామ్య విజయంగా చెప్పుకుంటుండగా, కేజ్రీవాల్ మాత్రం ఇది 'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే' అని అంటున్నారు.

# తమిళనాడు సీఎం ఎం.కే. స్టాలిన్ రాజీనామా.. గవర్నర్ ఆమోదం

చెన్నై (తమిళనాడు), అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం (ఐవీఖ) పరాజయం పాలైన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ రోజు (మంగళవారం) మధ్యాహ్నం ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. స్టాలిన్ రాజీనామాను గవర్నర్ వెంటనే ఆమోదించారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ ఆయన్ని కోరారు. తాజాగా జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 234 అసెంబ్లీ స్థానాలకు గాను.. ుఎఖ 108 స్థానాలను కైవసం చేసుకోగా.. అధికారంలో ఉన్న ఐవీఖ కేవలం 59 స్థానాలకే పరిమితమైంది. ఒక భారీ కుదుపుగా, ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొలత్తూరులో ుఎఖ అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజీనామా అనంతరం స్టాలిన్ 'శ' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. 'ప్రజల తీర్పును శిరసావహిస్తున్నాను. గత ఐదేళ్లలో డీఎంకే ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసింది. మా కూటమికి మద్దతు తెలిపిన కోట్లాది మంది ఓటర్లకు కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు డీఎంకే మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలతో స్టాలిన్ బుధవారం సమావేశం కానున్నారు. తమిళనాడు రాజకీయాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే-ఏఐఏడీఎంకే ద్వంద్వ ఆధిపత్యానికి ఈ ఎన్నికల ఫలితాలు తెరదించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి పది సీట్లు అవసరం కావడంతో ఇతర చిన్న పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది.

# జూబ్లీహిల్స్ అమ్మాయిల ట్రాప్ కేసు.. మరో నలుగురి అరెస్ట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

జూబ్లీహిల్స్ అమ్మాయిల ట్రాప్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మరో నలుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ప్రధాన నిందితుడు అర్జున్ తల్లి, మేనమామ, ఇద్దరు స్నేహితులు ఉన్నారు. బాలికలను ట్రాప్ చేయడంలో అర్జున్, ప్రవీణ్ సోదరులకు ఈ నలుగురు నిందితులు సహకరించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నలుగురిని నాంపల్లి కోర్టుకు తరలించా రు. ఈ కేసులో ఇప్పటికే అన్నదమ్ములు అర్జున్, ప్రవీణ్‌లను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు సోదరులు.. అమ్మాయిలను ట్రాప్ చేసి కార్లలో తిప్పుతూ లైంగిక దాడులకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. ఆ వీడియోలను ఉపయోగించి బాధితులను బెదిరించి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వెల్లడైంది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఇప్పటికే అనేక మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు

రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు

కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

సిద్దిపేట,

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేదని ప్రజలు చెప్పుకొని పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన: శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు. దీనిపై లోతుగా ఆలోచించాల్సి న విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

# బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది: వీహెచ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో మాట్లాడిన ఆయన, ఈ నెల 9వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు. 'బీసీ హక్కుల కోసం ప్రాణం పోయినా సరే పోరాడుతా' అని స్పష్టం చేసిన వీహెచ్.. బీజేపీ బీసీ ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 'అంబేద్కర్‌ను మా దేవుడిగా భావిస్తాం. అలాంటి మహనీయుడిని కూడా అవమానించే విధంగా పరిస్థితులు ఉన్నాయి' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న జనగణనలో బీసీల ప్రస్తావనే లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'బీసీలు ఓట్లు వేయడం లేదా? వారి సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు?' అని వీహెచ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు లేఖలు రాసినా స్పందన రాలేదని వీహెచ్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ధర్నాలు జరిగినప్పటికీ బీసీ సమస్యలపై కేంద్రం వైఖరిలో మార్పు రాలేదని వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే తాను నిరాహార దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించారు. వీహెచ్ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో బీసీ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

# ఒకేరోజు 6 ప్రాంతాల్లో హైడ్రా దాడులు.. అక్రమ యూనిట్లపై ఉక్కుపాదం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లు, =వీజ ప్లాంట్లపై హైడ్రా కఠిన చర్యలు చేపట్టింది. ఒక్క రోజులోనే 6 ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్లు నిర్వహించి, అక్రమ యూనిట్లపై దాడులు చేసి కూల్చివేతలు చేపట్టింది. గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి విలేజ్, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హైడ్రా బృందాలు దాడులు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 6 క్రషింగ్ యూనిట్లను తొలగించగా, 12 =వీజ ప్లాంట్లను కూల్చివేశారు. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల ఫిర్యాదు మేరకు హైడ్రా ఈ చర్యలు చేపట్టింది. సంబంధిత శాఖల ఆధ్వర్యంలోనే కూల్చివేతలు జరిగాయి. అక్రమ మైనింగ్, క్రషింగ్, ఆర్ఎంసీ ప్లాంట్లతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి అక్రమ యూనిట్లు గండికొడుతున్న పరిస్థితి. బడాబాబుల అండతో మైనింగ్, క్రషింగ్, =వీజ ప్లాంట్లు నడుస్తున్నట్లు సమాచారం. బడాబాబుల పైరవీలతో నడుస్తున్న యూనిట్లపై ఆయా శాఖల ఫిర్యాదులతో హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది.



# బిజెపికి సిఇసి ఏజెంట్ గా మారింది: మమతా బెనర్జీ

కోల్ కతా : అన్వేషనేత్రం ప్రతినిధి

బిజెపికి ప్రతిపక్ష నేతల్ని టార్గెట్ చేయడం అలవాటేనని దీదీ మమతా బెనర్జీ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే ఓట్ల తొలగించే ప్రక్రియ జరిగింది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కమిషన్ పై మమతా తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘమే అతి పెద్ద విలన్ అని బిజెపికి ఇసి ఏజెంట్ గా మారిందని, సిఇసి, బిజెపిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా కోల్ కతాలో ఆమె మీడియాతో మాట్లాడారు. తాము విలన్లపై పోరాటం చేశామని, వందకు పైగా సీట్లను బిజెపి చోరీ చేసిందని, సిఆర్పిఎఫ్ బలగాలు బిజెపి గూండాల్లా మారాయని మండిపడ్డారు. తమ వైఖరికి తమకు ఇండియా బ్లాక్ మద్దతు ఇస్తోందని, బిజెపిపై తమ పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఫోన్ చేశారని, ఇండియా కూటమి బలోపేతం చేస్తామని అన్నారని చెప్పారు. బిజెపి ఓట్ల చోరీపై పోరాడతామని సవాల్ విసిరారు. తాము ఓడిపోలేదని ..బిజెపి కుట్రవల్లే ఫలితాలు తారుమారు అయ్యాయని మమతా బెనర్జీ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైంది : హరీష్ రావు

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ రాగానే యూరియా అమ్మకాలపై నిషేధం మొదలైందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. యూరియా అమ్మకాలపై బ్యాన్ ఎందుకు పెట్టారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ పై హరీష్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూరియా అమ్మకాలపై బ్యాన్ విధించడం దిక్కుమాలిన చర్యని, చరిత్రలో



ఇలాంటి నిషేధం విధించిన దాఖలాలు లేవని తెలియజేశారు. స్టాక్ ఉన్నా రైతులకు యూరియా ఎందుకు ఇవ్వడం లేదని, యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని హరీష్ రావు విమర్శించారు. యూరిపై బ్యాన్ తో రైతులు ఉక్కిరిబిక్కిరి చేస్తుందని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరుతో రైతులు ఆందోళన చేస్తుంటే.. ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహించడం దారుణం అని రైతుబంధు ఇవ్వడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ధ్వజమెత్తారు. బోనస్ చెల్లింపు, పంటబీమా పథకం అమలులో ఫెయిల్ అని రుణ మాఫీ సక్రమంగా చేయలేదని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వారోత్సవాల పేరుతో డ్రామా ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి రైతుల ఉసురు తగులుతుందని, రైతు డిక్లరేషన్ పేరుతో నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతులు నిలదీయడంతో అధికారులు పారిపోయే పరిస్థితి వచ్చిందని, యూరియా అనధికార బ్యాన్ ను వెంటనే ఎత్తివేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# నకిరేకల్‌లో ?6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన : ప్రభుత్వ విప్ వేముల వీరేశం-









నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సుమారు ?6 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం కోసం మరో ?20 లక్షలు కేటాయించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం గారు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో నకిరేకల్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. పట్టణంలో మీ మీ ప్రాంతాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి, వెంటనే పనులు పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు.

ఇండ్లు లేని పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు.

గత ప్రభుత్వంపై విమర్శలు:

"బీఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో ఆర్థిక విధ్వంసం చేశారు. ఖజానా ఖాళీ చేశారు తప్పితే అభివృద్ధి పనులు చేయలేదు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన తీసుకొచ్చింది" అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం రాయం కొనసాగిస్తుంది అని ఎమ్మెల్యే గారు అన్నారు.

సంక్షేమ పథకాలు:

పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.కేరళ విజయంపై: "కేరళలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలిచింది. ఈ క్రెడిట్ శ్రీ రాహుల్ గాంధీ గారిదే. అదే సమయంలో మన సీఎం రేవంత్ రెడ్డి గారికి కూడా సగం క్రెడిట్ దక్కుతుంది" అని ఎమ్మెల్యే వీరేశం గారు పేర్కొన్నారు.

## నేతన్న భీమా చెక్కుల పంపిణీ



ఈ రోజు చేనేత జౌళి శాఖ నల్గొండ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్/గౌరవ మీూా శ్రీ వేముల వీరేశం గారి అధ్యక్షతన నేతన్న భీమా చెక్కుల పంపిణీ కార్యక్రమం మీూా క్యాంపు కార్యాలయం నందు అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గంలోని నకిరేకల్, మాౖర్రూర్, నోముల, ఎపూర్ , మాంద్ర , నేరడ, నెమ్మని, పల్లె పహాడ్ కు చెందిన 12 మంది నేత కార్మికులకు ఒక్కొకరికి 5 లక్షల చొప్పున మొత్తంగా 60 లక్షల రూపాయల భీమా చెక్కును ప్రభుత్వ విప్ మరియు గౌరవ మీూా శ్రీ వేముల వీరేశం గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.







నకిరేకల్ నియోజకవర్గం :-

నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి ౘ షాది ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసాను అందిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## సాయిబాబా మందిర్ లో నకిరేకల్, కేతపల్లి,కట్టంగూర్ మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ౘ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు-

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం గారు మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ







పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని... ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ?1,00,116 ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పథక లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈరోజు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారి అధ్యక్షతన నిర్వచించిన సమక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్ అన్న గారు, కమిటీ నిర్మాణ పరిశీలన భవిష్యత్ కార్యచరణ పై మాట్లాడటం జరిగింది. పార్లమెంట్ ఇన్చార్జి మామిడి స్టాలిన్ గారు,మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబురావు గారు,కు, తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ గారు, సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షులు నవీన్ గారు, హుజూర్నగర్ అసెంబ్లీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గారు,మరియు అసెంబ్లీ నాయకులకు మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.



ఎర్ర రాంబాబు
దీంజా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు
వార్డ్ మెంబర్
9701025246



మన చిన్ననాటి ప్రియ మిత్రుడు తౌర్రూరు వాస్తవ్యులు పెండెం రమేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు
ఈ ప్రత్యేక రోజు నీకు ఎన్నో సంతోషాలు, మంచి ఆరోగ్యం, విజయాలు తీసుకురావాలి.
కోరుకుంటున్నాను

మీ మిత్రడు
పేదాగాని సోమన్న




డోర్నకల్ నియోజకవర్గ ప్రగతి పద మార్గదర్శి, నియోజకవర్గ చరిత్రను మార్చిన జనం మెచ్చిన జనం నచ్చిన జననేత ప్రభుత్వ విప్, శాసనసభ్యులు లిడాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు మీ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు, పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని కళావతి సోమన్న గారు

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ కొనసాగింపు

**పాఠశాలల్లో మరోమూడేళ్ల కొనసాగేలా ఒప్పందం**

**మంత్రి లోకేశ్ సమక్షంలో విద్యాశాఖ ఒప్పందం**

:ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026-29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభమైంది.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రదీప్‌ను అడ్డుకున్న ప్రతీపశక్తులేవి?




ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఇటీవలే ముగిసిన ఎన్నికల ఫలితాలు సరిగ్గా 24 గంటల తర్వాత వెలువడబోతున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో పుదుచ్చేరి, అసోం రెండు చోట్ల భారతీయ జనతా పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. ఈసారి గెలిస్తే అసోంలో బిజెపి హ్యాట్రిక్ కొట్టినట్టే. పుదుచ్చేరి కేవలం 30 స్థానాలతో చాలా చిన్న రాష్ట్రం కాబట్టి లెక్కల్లోకి రాదు. ఇక మిగిలింది తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ ఈ మూడు రాష్ట్రాల్లో కూడా ఎట్టి పరిస్థితుల్లో తమ అడుగుపడాలని భారతీయ జనతా పార్టీ ఎప్పటినుంచో తహతహలాడుతున్న విషయం తెలిసిందే. ఈ మూడు రాష్ట్రాల్లో తాము అధికారంలోకి రాకపోవడం ఏమిటి అనే అసంతృప్తి భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వంలో నెలకొని ఉన్న విషయం అప్పుడప్పుడు స్పష్టంగా బయటపడుతూనే ఉంటుంది. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు రెండు దక్షిణాదిలో ఉన్నాయి. కేరళలో వామపక్షాల అధికారం నడుస్తున్నది. తమిళనాట ద్రవిడ పార్టీలు జాతీయ పార్టీలను అడుగుపెట్టనివ్వని స్థితి. ఇక పశ్చిమబెంగాల్ రాష్ట్రానిది ఒక ప్రత్యేక పరిస్థితి. అక్కడ మూడు పర్యాయాలుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్, బిజెపి బద్ధశత్రువు మమతా బెనర్జీ ఏలుబడిలో ఉన్నది. బంగ్లాదేశ్ సరిహద్దున ఉన్న రాష్ట్రం. 2011 నుండి 2026 దాకా అక్కడ తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉండటం, ఢిల్లీలో తమ ఏలుబడిని పదేపదే సవాలు చేస్తూ ఉండటం బిజెపికి కంటగింపుగా ఉండటం సహజం. 2021లోనే భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్లో అధికారంలోకి రావడానికి సర్వశక్తులు ఒడ్డినా ఓటింగ్ శాతం పెంచుకోగలిగింది కానీ అధికారంలోకి రాలేదు. భారతీయ జనతా పార్టీ. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పక్షం తానే గెలిచే అధికారంలోకి రావాలి అనుకోవడం చాలా సహజం. అందులో తప్పేం లేదు. అధికారంలోకి వచ్చి ప్రజాసేవ చేయాలనుకోవడం కాక రాజకీయ పార్టీలకు వేరే లక్ష్యం ఏముంటుంది. కాబట్టి భారతీయ జనతా పార్టీ కూడా పశ్చిమబెంగాల్‌లో తాను అధికారంలోకి రావాలనుకోవడంలో తప్పులేదు. అయితే ఏ రాజకీయ పక్షం అధికారంలోకి రావాలన్నా ప్రజామోదం ఉంటే తప్ప అది సాధ్యం కాదు అన్న విషయం గుర్తించాలి తప్ప ప్రజామోదాన్ని తామే కృత్రిమంగా సృష్టించే ప్రయత్నం చేయడమే అభ్యంతరకరం. అసోం, పుదుచ్చేరిలో బిజెపి గెలుపు బాటలో ఉన్నది. కేరళలో ఈసారి వామపక్ష కూటమి ఓటమి చవిచూసి కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ అధికారంలోకి వస్తుందని కూడా ఎగ్జిట్ పోల్స్ చెప్తూ ఉన్నాయి. తమిళనాడులో కొత్తగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి మొదటిసారి ఎన్నికల బరిలోకి దిగిన ప్రముఖ తమిళ నటుడు విజయ్ జోసెఫ్ అక్కడి రెండు జాతీయ పార్టీలు విడివిడిగా మద్దతు ప్రకటిస్తున్న ద్రవిడ పార్టీల భవిష్యత్తును ఊగిసలాటలో పడేసాడనే సంకేతాలు వెలువడుతున్నాయి. పశ్చిమబెంగాల్లో ఎన్నికలలో రాజకీయ పక్షాల వ్యవహారమే కాకుండా ప్రజలు ఎటువైపు ఉన్నారో తెలుసుకోవడం కోసం పనిచేసే సంస్థల పనితీరు, వ్యవహార శైలి కూడా వివాదాస్పదం కావడం ఆశ్చర్యం కలిగించేదే కాకుండా ప్రజాస్వామ్యవాదులు అందరినీ ఆందోళనకు గురిచేసింది. రాష్ట్రాల శాసనసభలకు, లోకసభకు ఎన్నికలు జరిగిన ప్రతిసారి కొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తుంటాయి. పోలింగ్ నాడు ఓటేసి బయటకు వచ్చిన పౌరులు కొంతమందితో మాట్లాడి వారు చెప్పిన దాన్ని బట్టి ఏ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నదో అంచనావేసి చెప్పే తతంగం ఎగ్జిట్ పోల్స్. జాతీయ స్థాయిలో ప్రాంతాలవారీగా అనేక సంస్థలు ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తూ ఉంటాయి. ఒక్కొక్క సంస్థ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడానికి అనుసరించే విధానం ఒక్కో రకంగా ఉంటుంది. నిన్నమొన్నటి దాకా ఎన్‌డిటివి అనే 24 గంటల జాతీయ న్యూస్ ఛానల్ నడిపిన ప్రణయ్ రాయ్ ఎగ్జిట్ పోల్స్‌కు నిర్వహణ విషయంలో ఆద్యుడు అని చెప్పాలి. ఆ తర్వాత ఎగ్జిట్ పోల్స్ నిర్వహణలో ప్రసిద్ధి చెందిన మరికొన్ని సంస్థల్లో అగ్రభాగాన ఉన్నది యాక్సిస్ మై ఇండియా అనే సంస్థ. ఈ సంస్థ నిర్వాహకుడు ప్రదీప్ గుప్తా విద్యాధికుడు, హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో విద్యనభ్యసించినవాడు. 2013 నుండి ఇప్పటివరకు ఆయన 63 ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తే 59 అసలు ఫలితాలతో సరిపోలడం విశేషం. బహుశా ఎగ్జిట్ పోల్స్ ఫలితాల చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ప్రదీప్ గుప్తా ఒక్క పశ్చిమ బెంగాల్ రాష్ట్రం సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ గణాంకాలను మాత్రమే వెల్లడించకుండా ఆపాలని నిర్ణయించుకోవడం దేశమంతటా చర్చనీయాంశంగా మారింది. అందుకు ప్రదీప్ గుప్తా చెపుతున్న కారణాలు తప్పనిసరిగా చర్చించవలసినదే. నాలుగు మాసాలపాటు తాము ఎన్నికల సర్వేలు నిర్వహించిన క్రమంలో 60 నుండి 70 శాతం మంది ప్రజలు నోరువిప్పడానికి కూడా నిరాకరించారని, వారంతా భీతావహులై ఉన్న కారణంగానే ఓటర్లలో నిశ్శబ్దం నెలకొని ఉన్నదని ఆయన ఎక్స్ ద్వారా వెలువరించిన ఒక ప్రకటనలో అధికారికంగా పేర్కొనడం విశేషం. ఇండియా తరఫున ఎన్నికల సర్వేలు నిర్వహిస్తున్న తమ బృందంలోని సభ్యులను మమతా బెనర్జీ ప్రభుత్వం అరెస్టు చేసి 20 రోజులకు పైగా జైలులో బంధించిన కారణంగా తాము హైకోర్టుకు వెళ్లి వాళ్లను విడిపించుకోవాల్సి వచ్చిందని కూడా ప్రదీప్ గుప్తా చెప్పారు. ఆ రాష్ట్రంలో పెద్దఎత్తున హింసాకాండ జరిగిందనీ, శాసనసభ్యులు, మంత్రులు, పెద్ద నాయకులే బయట తిరగలేని పరిస్థితులు ఏర్పడి దాడులు జరిగాయని అన్నారు.

## భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



### కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

### చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

### గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

### రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.



ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో ఖమ్మం లోని బస్సు కోసం వెయిట్ చేస్తున్న బస్టాండ్ లోని నిరుపేద ప్రయాణికులకు చల్లటి మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రజలు లంక వెంకటేశ్వర్లు కు అయన వెంటవున్నవారికి ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి తిరుపతి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం ఆదం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ మిల్లర్లపై హెచ్చరిక... ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభంతో ఫీల్డ్‌లోకి నిర్మలా జగ్గారెడ్డి







నిర్మలా జగ్గారెడ్డి మంగళవారం సదాశివపేట మరియు కొండాపూర్ మండలం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులను నేరుగా టచ్ చేశారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో రైతు సమస్యలను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆమె ప్రజల్లోకి తీసుకెళ్లారు. రైతులకు స్పష్టమైన సందేశ ప్రైవేట్ మిల్లర్ల వద్దకు వెళ్లి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు అమ్మాలని నిర్మలా జగ్గారెడ్డి గట్టిగా సూచించారు. ప్రభుత్వ కేంద్రాల్లో సన్న బియ్యం అమ్మిన రైతులకు క్వింటాల్‌కు ?500 బోనస్ అందుతుందని ప్రకటించడం రైతుల్లో ఆసక్తి రేపింది. పిఏసిఎస్ (గ్రాూజా) ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని ఆమె వివరించారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు: సదాశివపేట మార్కెట్ కమిటీ, నందికంది, మారేపల్లి, కొండాపూర్, తేర్పోల్, గొల్లపల్లి, మాల్కాపూర్, ఈ కేంద్రాలు రైతులకు సమీపంలో ఉండేలా ప్లాన్ చేయడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకత్వం పెద్ద ఎత్తున పాల్గొనడం గమనార్హం: అలివేని నర్సింహా రెడ్డి, కంది కృష్ణ అంజమ్మ సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిద్దన్న వ్యవసాయ శాఖ అధికారులు, తహశీల్దార్లు ఇది స్థానిక స్థాయిలో రాజకీయ బలం ప్రదర్శనగా కూడా కనిపిస్తోంది. రైతు దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం కీలకంగా మారింది.

రైతులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే విధానాలు బోనస్ ప్రకటన

గ్రామ స్థాయిలో కార్యకర్తల యాక్టివేషన్ ఇవి అన్నీ కలిసి ఎన్నికల ముందు బలమైన సంకేతాలు ఇస్తున్నాయి. ముఖ్యంగా సదాశివపేట, కొండాపూర్ మండలాల్లో రైతు ఓటు ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల ఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం పెరిగింది. రైతులు సరైన ధర కోసం ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితి ఉంది. ప్రైవేట్ మిల్లర్లు తక్కువ ధరలు ఇవ్వడం, తూకంలో మోసాలు వంటి సమస్యలు తరచుగా వినిపిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు రైతులకు భరోసా కలిగించే అంశంగా నిలుస్తున్నాయి. రైతులకు ఆర్థిక లాభం – – రాజకీయంగా మద్దతు... ఈ రెండు లక్ష్యాలతో నిర్మలా జగ్గారెడ్డి పర్యటన సాగినట్లు స్పష్టమవుతోంది. రైతు సంక్షేమం ం ఎన్నికల వ్యూహం = ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం.

## నిడమానూరు నూతన జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసినఘా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్

నిడమానూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా పృథ్విరాజ్ డి.టి భాధ్యతలు





స్వీకరించారు ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన ఘా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్, బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, సీనియర్ అడ్వకేట్ బొల్లం శ్రీనువాస్ యాదవ్, న్యాయవాది రేఖ నాగరాజు యాదవ్ తదితరులు. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల వేగవంతమైన పరిష్కరానికి కృషి చేస్తాన్ననారు మరియు ప్రజలకు పారిదర్శక సేవలు అందించి న్యాయవ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతామన్నారు.



కరీంనగర్ గ్రంథాలయ చెర్మెన్ సత్తు మల్లేష్ అన్న గారి పుట్టినరోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన అయన కు అయన కుటుంబానికి మంచి ఆరోగ్యం అయ్స్ ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రాధ్దిస్తున్నాం మహిళా అసెంబ్లీ ఇంచార్జ్ హసీనా మమ్మద్ మహిళా నాయకురాళ్లు శిల్పా మహా స్వప్న దివ్య శారద
తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి పర్యటన వివరాలు

. ఉదయం 08:00 గంటలకు
నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ?9 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.నకిరేకల్ పట్టణంలో కాలంవారి కుంట వద్ద 2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తారు.నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ?10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మసీదు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.




. మధ్యాహ్నం నుండి
నియోజకవర్గ పరిధిలో జరిగే పలు శు భకార్యాలకు హాజరవుతారు.
కావున స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకాగలరు.
ఇట్లు
ప్రభుత్వ విప్ కార్యాలయం,
పన్నాలగూడెం, నకిరేకల్.

## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన బేరి రామచంద్ర యాదవ్



హైదరాబాద్

మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. పూల మాలలతో, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ కు అయన కుటుంభానికి మంచి ఆరోగ్యం అయ్స్ ఇవ్వాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మరింత సహాయ సహకారం అందించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలన్నారు.




భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు రేపు 06/05/2026(బుధవారం) వివిధ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. వారి పర్యటన వివరాలు.

1.ఉదయం 09:40 గంటలకు:లి బి.ఎం.ఆర్ సార్థ కన్వెన్షన్ సెంటర్‌లో సిద్ధంకి అచ్చిరెడ్డి – రాజమణి గారి కుమార్తె వివాహానికి హాజరవుతారు.

2.ఉదయం 10:25 గంటలకు:లి ఘట్‌కేసర్ ఏదిలాబాద్ కొర్రముల రోడ్డులోని జె.కె కన్వెన్షన్ హాల్‌లో వేముల భాస్కర్ గౌడ్ కుమారుడి వివాహానికి హాజరవుతారు.

3.మధ్యాహ్నం 01:00 గంటలకు:లి భువనగిరిలోని రావి భద్ర రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వికలాంగులకు బ్యాటరీ వాహనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

4.మధ్యాహ్నం 01:30 గంటలకు:లి మోత్కూర్ మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో మల్లబోయిన బాలయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరవుతారు.

5.మధ్యాహ్నం 03:30 గంటలకు:లి దమ్మాయిగూడ – నాగారం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్‌లో పెద్ద లాల్ రాజ్ కుమారుడి వివాహానికి హాజరవుతారు.

## భువనగిరిలో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం

భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్యగారు , భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డిగారు, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేలుగారు, ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ గారు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..







విశ్వమంతటా మానవాళికి సహనం, ప్రేమతత్వాన్ని,అహింస,శాంతి వంటి విలువలను బోధించిన గౌతమ బుద్ధుని సందేశాలు సదా ఆచరణీయం..
ఆ మహనీయుని బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షిస్తూ,బుద్ధ పౌర్ణమి శుభాకాంక్షలు
నేనావత్ దేవరన్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



## కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన తమిళనాడు ప్రజలు

### మతోన్మాద పార్టీని ఒక్క సీటుకే పరిమితం చేసిన తమిళ ప్రజలకు అభినందనలు

### బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య



నేరేడుచర్ల:-మే 5 అన్వేషనేత్రం

తమిళనాడు ప్రజలు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ అన్నారు తమిళనాడు రాష్ట్రంలో నిన్న వెలువడిన అసెంబ్లీ ఫలితాల లో దళపతి విజయ్ అనూహ్యంగా ముఖ్యమంత్రి పీఠానికి చేరువలోకి రావడాన్ని హర్షిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో టపాసులు పేల్చుతూ మిఠాయిలు పంచుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశంలో హేతువాదానికి పెద్ద పేట వేసే రాష్ట్రంగా గుర్తింపు పొందిన తమిళనాడు రాష్ట్రంలో ఒక దళితుడు ముఖ్యమంత్రి కావడం దక్షిణాది రాష్ట్రాల్లో జరగబోయే రాజకీయ మార్పుకు శ్రీకారమని, గతంలో ఉత్తర భారత దేశంలో అట్టడుగు వర్గాలకు చెందిన పేద వర్గాల వారు శాసనసభకు ఎన్నికైన సందర్భాలు అనేకం ఉన్నాయని ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రారంభం అయ్యిందని తన వ్యక్తిగత డ్రైవరు కొడుకుకు టికెట్ ఇచ్చి దళపతి విజయ్ సాధారణ వ్యక్తిని ఎమ్మెల్యే చేశారని ఇది ఎంతో హర్షించదగ్గ పరిణామం అని తెలుగు రాష్ట్రాలకు కూడా ఈ సాంప్రదాయం వస్తే బాగుంటుందని తెలంగాణలో కార్పొరేట్ రాజకీయాలు రాజ్యశీ ఏలుతన్నాయని ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గానికి యాభై నుంచి 100 కోట్ల రూపాయలు ఖర్చు రావడం వల్ల పేద మధ్యతరగతి వర్గాల వారు నీతి నిజాయితీగల వారు రాజకీయాలలో సేవాభావంతో పనిచేసే వారికి పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని ఈ సంప్రదాయానికి ఇంతటితో స్వస్తిపలకాలనీ వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మంద భిక్షం మాదిగ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కుర్రి నర్సయ్య కొదమగుండ్ల నాగరాజు అమరారపు చిన్న అబ్రహం బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈనెల 10న ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంత చేయాలి

### తెలంగాణలో 2028 లో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్

### విలేకరుల సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి

సూర్యాపేట జిల్లా న్యూస్ మే :05 (అన్వేషనేత్రం ):

భారతదేశ సమైక్యతను కాపాడుతూ దేశాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తూ మూడోసారి ముచ్చటగా గెలిచి తెలంగాణకు మొదటిసారి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నట్లు ఈ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బిజెపి ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు మూడోసారి గెలిచిన తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా హైదరాబాద్ జంట నగరాలను కాషా యికరణ చేసి నాలుగు లక్షల మంది ప్రజలతో సభను విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణలో గత ఎన్నికల్లోనే బిజెపి అధికారంలోకి రావాల్సి ఉండగా కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ తెచ్చినమని చెబుతున్న బిఆర్ఎస్ స్వాతంత్రం తెచ్చినమని చెబుతున్న కాంగ్రెస్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా బి ఆర్ ఎస్ మార్చిందని, కాంగ్రెస్ రిటైర్ అయిన ఉద్యోగులకు కనీసం బెనిఫిట్స్ ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. నెలకు ఆరున్నర వేల కోట్ల ఇఎంఐలు కడుతున్నారంటే దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. దేశానికి బిజెపి ఆవశ్యకత ఎంతైనా ఉందని దేశ స్వాతంత్రాన్ని కాపాడే ఆలోచన చేసేది బిజెపి తప్ప మరో పార్టీ కాదన్నారు. బెంగాల్లో వలసవాదులకు అన్ని సౌకర్యాలు కల్పించి మమత బెనర్జీ చేసిన దుశ్చర్యలను ప్రజలంతా ఖండించారని చివరకు వామపక్షాలు కూడా బిజెపికి మద్దతు




పలికాయన్నారు. దేశానికి కావలసింది సమైక్యత, అభివృద్ధి అని అవే ప్రధాని నరేంద్ర మోడీ మూడుసార్ల గెలుపుకు కారణం అయ్యాయన్నారు. తెలంగాణలో కూడా 2028 జమిలి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరెండ్లు గడుస్తున్న ఏమి చేయలేదని మిగిలిన రెండున్నరేడ్లలో ఒక సంవత్సరం ఎన్నికల హడావుడికే సరిపోతుందని ఇక సంవత్సరంనర కాలంలో ఏమి చేయలేదన్నారు. ప్రస్తుతం రైతుల ధాన్యం కొనుగోలు చేయలేక రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ వైఫల్యాలు చాలానే ఉన్నాయని బిజెపినే ఫ్యూచర్ ఆఫ్ నేషన్ అన్నారు. అనంతరం ఈనెల 10న జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు ప్రజలు, బిజెపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరుతు వాల్ పెయింటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం పరిణిత, రాష్ట్ర నాయకులు తుక్కాని మన్మధ రెడ్డి, కడియం రామచంద్రయ్య, బూర మల్సూర్ గౌడ్, బొలిశెట్టి కృష్ణయ్య, చలమల్ల నరసింహ, దోసకాయల ఫణి నాయుడుతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 05 (అన్వేషనేత్రం):

జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమన్వయంతో సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని, ముఖ్యంగా రైతులకు అధిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన రైతు వారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయం కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, రైతులకు ఆర్థికంగా







వెన్నుదన్నుగా నిలిచే విధంగా ఆధునీకరణ చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఉద్యానవన మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో రైతుల్లో అవగాహన పెంపొందించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సాగు విస్తీర్ణాన్ని భారీగా పెంచాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, ఇప్పటికే సాగు చేస్తున్న తోటలకు 'ఫీల్డ్ విజిట్' చేయించాలని, తద్వారా సాగు పద్ధతులు, వచ్చే లాభాలపై వారికి ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని, లబ్ధిదారుల జాబితాను తక్షణమే సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో నీటి వసతి పుష్కలంగా ఉన్న నేపథ్యంలో, కూరగాయల సాగును లాభసాటిగా మార్చాలని కలెక్టర్ పేర్కొన్నారు. కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, వ్యవసాయ యంత్రీకరణను జోడించి శ్రమను తగ్గించి దిగుబడిని పెంచాలని తెలిపారు.. కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలన్నారు. నీటి పొదుపుతో పాటు సాగు వ్యయం తగ్గించేందుకు సాంకేతికతను వాడాలని సూచించారు. పర్యావరణానికి మేలు చేసే, తక్కువ ఖర్చుతో కూడిన నానో యూరియా వాడకంపై విస్తృత ప్రచారం చేయాలి. ఇందులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) చొరవ చూపి రైతులకు చేరువ చేయాలని కలెక్టర్ తెలిపారు. వరి ఒక్కటే కాకుండా, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని , ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో రైతులతో సమన్వయం చేసుకుంటూ, వారికి అదనపు ఆదాయం కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి, అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి పిలుపునిచ్చారు. ?ఆయిల్ ఫామ్ ఒకసారి నాటితే దాదాపు 25 నుండి 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు. వరి వంటి పంటలతో పోలిస్తే పెట్టుబడి తక్కువని, కూలీల సమస్య కూడా ఉండదని రైతులకు వివరించారు. రైతులు పండించిన గెలలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్దేశిత కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుందని, అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, దళారీల ప్రమేయం ఉండదని భరోసా ఇచ్చారు. ?మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఎరువులు మరియు మార్కెటింగ్ సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ? కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ నాగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ, కెవికె సైంటిస్ట్ నరేష్, తహసిల్దార్ కృష్ణయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధన దిశగా శ్రమించాలి.

### జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,మే 5:




విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణతో శ్రమించాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని పద్మనగర్‌లో గల మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ఘనంగా సత్కరించారు.పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఉత్తీర్ణతలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ఆయన ప్రశంసించారు.పాఠశాలకు నిరంతరం సహకారం అందిస్తున్న దాత మిర్యాల యాదగిరి సోదరులను కలెక్టర్ అభినందించారు. పాఠశాల అభివృద్ధికి వారు అందిస్తున్న మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మిర్యాల యాదగిరి మాట్లాడుతూ, తమ తల్లిదండ్రులు మిర్యాల కమలమ్మ వెంకటేశం పేరుతో ఈ ప్రభుత్వ పాఠశాలను స్థాపించి పేద విద్యార్థులకు విద్యావకాశం కల్పించామని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు.పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన





విద్యార్థులు సి.హెచ్. జెస్సి (558), పి. స్వాతి (543), సి.హెచ్. గీతాంజలి (539), ఎస్. శ్రీ హరిషిత (539), ఎస్. కారుణ్య (530), ఎన్. మణికంఠ (527), పి. శివ సాహితి (505), కే. పూజ (500)లను ఈ సందర్భంగా అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జాతీయ యువజన పురస్కార గ్రహీత గంజి రాజేందర్, కాలనీ వాసులు చెరిపెల్లి జయప్రకాష్, ఉపాధ్యాయులు అనిత, విజయ్ కుమార్, నరేష్, సాఫియా, సిబ్బంది రాపోలు సుధర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఐ విచారణపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబట్టిన బీఆర్ఎస్ నేతలు.

నల్లగొండ,అన్వేషనేత్రం,మే 5:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జి. జగదీష్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేబినెట్ సమావేశాల నిర్ణయాల కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. గత విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై సీబీఐ విచారణకు కేబినెట్ తీర్మానం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సీబీఐపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, అదే సంస్థకు విచారణ అప్పగించడం విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ పోలీసులపై నమ్మకం లేకపోవడమే ఈ నిర్ణయానికి కారణమా అని ప్రశ్నించారు. విద్యుత్ రంగంలో గత కమిషన్ విచారణలు, నివేదికలు ప్రభుత్వానికి అందినప్పటికీ వాటిని అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, ధాన్యం కొనుగోళ్లు వంటి అంశాలను పక్కన పెట్టి విచారణలపై దృష్టి పెట్టడం సరికాదని అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు అందించిన గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, హైదరాబాద్ నగరంలోనూ కరెంట్ సమస్యలు పెరిగాయని చెప్పారు. ప్రభుత్వంపై సీబీఐ విచారణ నిర్ణయం రాజకీయ ఉద్దేశాలతో తీసుకున్నదేనని




బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ విచారణలతో ఏ ప్రయోజనం ఉండదని, కేసీఆర్ అన్ని విచారణల్లోనూ నిర్దోషిగా బయటపడతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నేతలు ఓ. నరసింహ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కె. కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రం వద్ద రైతుల ధర్నా



అడవిదేవులపల్లి,అన్వేషనేత్రం మే 5 :

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఐకెపి కేంద్రం వద్ద మంగళవారం నాడు రైతులు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా రైతు పాతులోతు సక్రు మాట్లాడుతూ నెలరోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రాశులు పోసి నిరీక్షిస్తున్నామని కానీ ఇంతవరకు వరి ధాన్యం కాంటాలు వేయకుండా ఆలస్యం చేస్తున్నారన్నారు గాలి దుమారానికి రాశుల మీద కప్పిన పట్టలు కూడా ఎగిరిపోతున్నాయని వర్షం వస్తే దాన్యం తడుస్తుందని ఆందోళనగా ఉందన్నారు తాలు పేరుతో అదనంగా కోత విధిస్తున్నారని తెలిపారు రైతుల ధర్నాను తెలుసుకున్న తహసిల్దారు రాగ్య నాయక్ ఎస్ఐ శేఖర్ అక్కడికి వెళ్లి పది రోజుల్లో ధాన్యం మొత్తం మిల్లులకు ఎగుమతి చేస్తామన్నారు ఉన్నతాధికారులతో మాట్లాడామని రైతులు ఆందోళన చెందవద్దని వారు తెలిపి ధర్నా విరమింప చేశారు ఈ కార్యక్రమంలో రైతులు పెద్దింటి ఏడుకొండలు, గోనె సత్యనారాయణ, పాతలోత్ శంకర్, పాతులోత్ సక్రు పాతులోతు సుగుణ, బైరం లక్ష్మీనారాయణ, చిట్టిపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



### ఆరెంజ్ క్యాప్‌తో అభిషేక్ శర్మ

# పర్పుల్ క్యాప్‌తో ఇషాన్ మలింగా!

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తూ.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తుంది. వరుసగా 5 విజయాలతో అదరగొట్టింది ఎస్ఆర్‌హెచ్ టీమ్. కేవలం మ్యాచ్‌ల్లో విజయాలతోనే కాకుండా.. వ్యక్తిగత అవార్డుల పరంగా కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆధిపత్యం చాటుతోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ రేసుల్లో టాప్‌లో సన్‌రైజర్స్ నిలిచింది.బ్యాటింగ్ విభాగంలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 209.35 స్ట్రైక్ రేట్ తో 425 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు మంచి ఆరంభాలు అందిస్తున్నాడు. ఇక అభిషేక్ శర్మకు తోడుగా కాటేరమ్మ కొడుకు హెన్రిచ్ క్లాసెన్ కూడా సూపర్ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. క్లాసెన్ కూడా 414 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతూ ఉన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో మిడిల్ ఓవర్లలో జట్టుకు స్థిరత్వాన్ని అందిస్తూ భారీ స్కోర్లను అందిస్తున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో ఇషాన్ మలింగా కళ్లు చెదిరే ప్రదర్శనతో పర్పుల్ క్యాప్ రేస్‌లో మొదటి స్థానానికి దూసుకొచ్చాడు. 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్‌లో నిలిచాడు. అతని బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. డెత్ ఓవర్లలో మలింగ వేసే యార్కర్లు, వేరియేషన్స్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాయి. అలాగే బౌలింగ్‌లో ఇషాన్ మలింగా తర్వాత భువనేశ్వర్ కుమార్, జోఫ్రా ఆర్చర్‌లు కూడా వికెట్ల వేటలో దూసుకొస్తున్నారు.






# మహిళలు స్నానం చేస్తుండగా వీడియో తీస్తూ దొరికిపోయిన శ్రీలంక క్రికెటర్లు

ఆటతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నా, బుద్ధి మాత్రం మారలేదు. ఇద్దరు క్రికెటర్లు చిల్లరపనులతో పరువు పోగొట్టుకున్నారు. శ్రీలంక క్రికెట్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు అరెస్ట్ కావడం కలకలం రేపుతోంది. శ్రీలంక అండర్-19 క్రికెట్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు దొంగతనంగా ఒక మహిళా డాక్టర్ వీడియో రికార్డ్ చేస్తూ పట్టుబడ్డారు. ఒక అవమానకరమైన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నారాహేన్‌పిట ప్రాంతంలోని ఒక హోటల్‌లో జరిగినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒక మహిళా డాక్టర్ ఫిర్యాదు చేయడంతో క్రికెటర్ల బాగోతం బయటపడింది. బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నప్పుడు మహిళల వీడియో రికార్డ్ చేస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఒక ప్రొఫెషనల్ కాన్ఫరెన్స్ కోసం పలువురు మహిళా డాక్టర్లు ఆ హోటల్‌లో బస చేసినట్లు తెలుస్తోంది. ఆ బాత్‌రూమ్‌లో ఉన్న చిన్న చిన్న రంధ్రాలు, ఖాళీ స్థలాన్ని వాడుకుని ఈ ఆటగాళ్లు మొబైల్ ద్వారా మహిళలు స్నానం చేస్తున్న వీడియోలను రికార్డ్ చేశారు. ఇద్దరు శ్రీలంక క్రికెటర్లు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, అక్కడి కోర్టు రూ. 5 లక్షల వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసు తదుపరి విచారణ మే 25కు వాయిదా వేశారు. రికార్డు చేసిన వాటిలో ఏదైనా వీడియోను ఇంటర్నెట్‌లో షేర్ చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ యువ క్రికెటర్లు హోటల్‌లో కొంతమంది మగవారి వీడియోలను కూడా రికార్డ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. శ్రీలంక క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వాతో పాటు బోర్డులోని ఇతర అధికారులు ఇటీవల రాజీనామా చేశారు. శ్రీలంక క్రికెట్ ఇప్పటికే వివాదాల్లో చిక్కుకుంది. ప్రస్తుతం బోర్డు వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుంది. కొంతకాలం కిందట నుంచి కేంద్రమే క్రికెట్ వ్యవహారాలను చూస్తోంది.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్

దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్.



# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా



# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?

టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. క 'జై హనుమాన్'లో కన్నడ స్టార్, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ హనుమంతుడుగా చేస్తున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి లాంటి పవర్‌ఫుల్ పర్ఫార్మర్‌కు తోడు అక్షయ్ ఖన్నా వంటి వెర్సటైల్ యాక్టర్ తోడవ్వడం సినిమాకు పెద్ద అసెట్ కానుంది.

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా ఉన్నారు. యష్ 'టాక్సిక్'లో తారా సుతారియా ఓ కీలక పాత్రను పోషిస్తోన్న విషయం తెలిసిందే. విషయం తెలిసిందే.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434